
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 2 మే 2023
4
తిరుపతి





తిరుపతి ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో జరిగిన మే డే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

- వాడవాడలా రెపరెపలాడిన 'ఎర్రజెండా'
- మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మికశక్తి ఏకం కావాలి
- మేడే వేడుకల్లో కార్మిక సంఘాల నేతల పిలుపు

మేడే పండగ.. శ్రామికులకు అండగా..!



తిరుపతిలో..



వరదయ్యపాలెంలో..

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, సిటి, యంత్రాంగం

మేడే పండగ.. వందల సంఖ్యల్లో వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడింది.. మేడే తోరణాలతో, ఎర్రజెండాలతో, కార్మిక కర్షకులు ధరించిన ఎర్రషర్టులు, చీరలతో ఆయా ప్రాంతాలు ఎర్రబారాయి.. ర్యాలీలతో పురవీధులు హోరెత్తాయి.. మేడే 138వ దినోత్సవం సందర్భంగా సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిపిన ఎర్రజెండా ఆవిష్కరణలు కార్మికుల్లో మేడే స్ఫూర్తిని నింపింది. మతోన్మాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా కార్మిక శక్తి అంతా ఏకమవ్వాలని నేతలు పిలుపునిచ్చారు.

వెంకటగిరిలో రాజావీధి, పాత బస్టాండ్ మీదుగా పాత తహశీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శన సాగింది.జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన సభకు వడ్డిపల్లి చెంగయ్య అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఎపిపి ప్రకృతి కుమార్ మాట్లాడుతూ 1986లో చికాగో నగరంలో పుట్టిన ఎర్ర జెండా మేడే స్ఫూర్తిని నింపిందన్నారు. సిపిఎం ప్రజా సంఘాలు మేడే స్ఫూర్తిని కొనసాగిస్తూ కార్మిక హక్కుల కోసం పోరాడాలన్నారు. మతోన్మాదానికి, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాల నుంచి, నేడు 12 గంటలకు పెంచి పనిభారాన్ని యాజమాన్యాలు పెంచేశాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు స్వరూపరాణి, మంజుల, పట్టణ అధ్యక్షులు ఉదయభాస్కర్, లాయర్ రాజేష్, లీలావతి, రోజా రమణి, సుజాత, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రక్షించుకుందాం : కందారపు మురళి

దేశంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుసరిస్తున్న నిర్బంధ విధానాలను కలసికట్టుగా ఎదుర్కోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సోమవారం తిరుపతి రుయా, స్విమ్స్ ఆస్పత్రులు, టిటిడి అన్నమాచార్య కళామందిరం, టిటిడి పరిపాలనా భవనం, సిపిఎం, సిఐటియు జిల్లా కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం, బిల్డింగ్ కార్మికుల సమావేశం, 'ప్రజాశక్తి' ఎడిషన్ కార్యాలయాల్లో ప్రసంగించారు. కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తెచ్చిందని, దేశంలో 12 గంటల పని విధానానికి అంకురార్పణ చేసిందన్నారు. మే దినోత్సవ స్ఫూర్తితో ఎనిమిది గంటల పని విధానానికి పోరాటాలను ఉధృతం చేయాలని, మళ్లీ పాత రోజుల్లోకి వెళుతున్నామన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని అధికారికంగా ప్రకటించిందన్నారు. ధరలు పెద్దఎత్తున పెరుగుతుంటే కార్మికుల నిజ వేతనాలు రోజురోజుకూ కుదించబడుతున్నాయన్నారు. రాజ్యాంగ విలువలు మరచిపోయి టిటిడి ఈవో, కలెక్టర్‌లు తిరుమల కొండపై పొరకలు చేతబట్టి కార్మికుల మెడపై కత్తి ఉంచడం దారుణమన్నారు. అటవీ కార్మికులు 903 రోజులుగా దీక్షలు చేస్తున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కెవిఎన్ ప్రసాదరావు, ఆర్.లక్ష్మి, వేణుగోపాల్, మల్లికార్జునరావు, మోహన్‌రావు, చిన్నా, మునిరాజ, రేఖ, గంగులప్ప, చంద్రశేఖర్ భాగవతార్, సుబ్రమణ్యం, రవి, సుబ్బు, గురవయ్య, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్‌లో.. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగ వెంకటేష్ పాల్గొ న్నారు. యూనివర్సిటీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షురాలు చంద్రమ్మ పాల్గొన్నారు.

తిరుచానూరులో.. ఆటోస్టాండ్ వద్ద సర్పంచి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎఐటియుసి కార్మిక స్థూపానికి పూజలు చేశారు. బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వార్డు మెంబర్ మునేంద్ర, ముల్లపూడి సర్పంచి సూరి, సిపిఐ నాయకులు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోటలో... సీపిఎం సీనియర్ నాయకులు పీవీ కృష్ణయ్య ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కార్మికులు అలుపెరగక పోరాటాలు చేస్తామని ప్రతినబూనారు. నాయకులు పీవీ కృష్ణయ్య, చంద్రయ్య, కె.రమణయ్య, ఎం.హరనాథ్, నాగరాజు, వి.లక్ష్మి, విజయమ్మ పాల్గొన్నారు. తిరుమల పాల డెయిరీ అధినేత శ్రీనివాసులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

బిఎన్ కండ్రిగలో... నాయకులు రమణయ్య, బాలగురవయ్య ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. కార్మికుల ఐక్య పోరాటాల వల్లనే అనేక హక్కులు, చట్టాలను సాధించుకున్నామన్నారు. ధనంజయులు, తిరుపాలయ్య, గంగాధరం, సుబ్బయ్య పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో.. మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్ అధ్యక్షతన జెండా ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఎన్.యాదగిరి కార్మికులకు మేడే విశిష్టతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న మాటను విస్మరించడం తగదన్నారు. నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్ పాల్గొన్నారు. సిపిఎం కార్యాలయం నుంచి వివేకానందరోడ్డు, టవర్‌క్లాక్ సెంటర్, బజారువీధి ఆస్పత్రి రోడ్డు మీదుగా ఎంఆర్‌ఒ ఆఫీసు దగ్గర ఉన్న సభా స్థలం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. ఆటో యూనియన్ పట్టణ సహాయ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో సిఐటియు ఆటోస్టాండ్‌ను జిల్లా నాయకులు బివి రమణయ్య ఆవిష్కరించారు. సీనయ్య, సురేంద్ర, వి.వెంకటేశ్వర్లు, వి.కోటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో...కూరగాయల మార్కెట్ వద్ద హమాలీ యూనియన్, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆటోస్టాండ్, సిఐటియు కార్యాలయం, ఈసిఎల్ కంపెనీ వద్ద, తొట్టంబేడు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, తంగేళ్లపాలెంక్వారీ లారీ టిప్పర్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జరిగింది. నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, అన్వర్‌బాషా, వేణు, రాజా పాల్గొన్నారు. శ్రీకాళహస్తి రూరల్ రాచగున్నేరి పంచాయతీ పరిధిలో ఉన్న ఈసిఎల్ కర్మాగారం ఆవరణలో ఎర్రజెండాను ఎగురవేశారు. మాజీ సర పంచి బొల్లినేని జగన్నాథం నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగంలో ఉన్న చట్టాలను సవరిస్తూ కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కార్యాలయ ఆవరణలో ఎపి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడే జరిగింది. ఐఎన్‌టియుసి నేత ఈశ్వర్‌రెడ్డి, గౌరవ సలహాదారు మునెయ్య పాల్గొన్నారు.

బాలాయపల్లిలో...నాయకులు రాజగోపాల్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

పుత్తూరు టౌన్‌లో... అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జెండాను నాయకులు ఆర్.వెంకటేష్, ఎల్ఐసి యూనియన్ కార్యదర్శి లక్ష్మణ్‌కుమార్ దస్తగిరి, అంగన్‌వాడీ కార్యదర్శి మునికుమారి, రాధ, భాస్కర్, ఎ.విజయ్ పాల్గొన్నారు. పయనీర్ కాటన్‌స్పిన్నింగ్ మిల్లులో మంత్రి ఆర్‌కె రోజా సోదరుడు వై.రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం నిర్వహించారు. యూనియన్ మాజీ గౌరవాధ్యక్షులు గోపాల్‌రెడ్డిని స్మరించుకున్నారు. పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్లు డి.జయప్రకాష్, కౌన్సిలర్లు భానుమతి చక్రి, కార్మిక సంఘం అధ్యక్షులు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కెవిబిపురంలో... నాయకులు రాజేశ్వరి, నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. దేవిపూర్ణమ్మ, శివశంకరి, జ్ఞానమ్మ, శంకరయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు. వరదయ్యపాళెంలో.. నాయకులు నాగలాపురం నాగరాజు, నియోజకవర్గ నాయకులు ధనంజయులు, శాంతి ఆవిష్కరించారు. **రేణిగుంటలో...** 15 ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. సిఐటియు మండల అధ్యక్షులు టి.నరసింహారెడ్డి, మండల కార్యదర్శి కె.హరినాథ్, సీనియర్ నాయకులు వెంకటరమణ, శివానందం, సెల్వరాజ్ పాల్గొన్నారు. రేణిగుంట ఎస్టేట్‌లో నందిపాలిమర్ కంపెనీ వద్ద యూనియన్ అధ్యక్షులు రామిరెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఆయిల్ ఫ్యాక్టరీ ప్రాంతంలో వాల్టర్క్ కంపెనీ వద్ద యూనియన్ కార్యదర్శి జయరామిరెడ్డి, సూపర్‌వైజర్ చేతుల మీదుగా జరిగింది. మల్లాది డ్రగ్స్ కంపెనీ వద్ద యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మునికృష్ణారెడ్డి, మోహన్ పాల్గొన్నారు. గాజులమండ్యం ఆయిల్ ఫ్యాక్టరీ సర్కిల్ వద్ద 'మాతమ్మ ఆటో స్టాండ్' జెండా ఆవిష్కరణ సర్పంచి రమేష్, ఎంపిపి అత్తూరు హరిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా జరిగింది. మోటార్ వెహికల్స్ మెకానిక్ గౌరవాధ్యక్షులు సిహెచ్ ఐజయ్య, యూనియన్ అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి మస్తాన్ పాల్గొన్నారు.



తిరుపతిలో..



వెంకటగిరిలో..



మంగళంలో..

నాగలాపురంలో... రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్దన్ జెండా ఎగురవేసి పేదలకు అన్నదానం చేశారు. మురగేషన్, సురేష్, కుప్పయ్య, రాజా పాల్గొన్నారు. పాకాలలో సిఐటియు నాయకులు మధుసూదనరావు, ఎఐటియుసి నాయకులు ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది. కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేటలో... సిపిఎం జిల్లానాయకులు ఎ.పుల్లయ్య, ఎస్.సాంబశివయ్య జెండాను ఎగురవేశారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సూళ్లూరుపేట మండల పరిధిలో 22 ప్రదేశాలలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బి.పద్మనాభయ్య, ఎస్.సాంబశివయ్య, డిఆర్‌యు నాయకులు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, సుంకర అల్లేయ, మనోహరం పాల్గొన్నారు. **నారాయణవనంలో...** హమాలీ వర్కర్స్ యూనియన్, పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా నాయకులు దాసరి జనార్దన్ ఆధ్వర్యంలో మేడే జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి ఆర్.మునిశంకర్, గిరిధర్ యాదవ్, నాగరాజు, రాజేంద్ర, ఆర్ముగం, వెంకటేష్, సుబ్రమణ్యం, నరేష్, శేఖర్ పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో... అంగన్‌వాడీ యూనియన్ సూళ్లూరుపేట ప్రాజెక్టు సెక్రటరీ హైమావతి జెండాను ఎగురవేసి వందనం చేశారు. సెక్టార్ లీడర్లు సుమతి, కవిత, మంగమ్మ పాల్గొన్నారు.

తిరుపతి పురవీధుల్లో సిఐటియు భారీ ర్యాలీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ / తిరుపతి (మంగళం):

సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటితరంగంలోని యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు తిరుపతి పురవీధుల్లో జెండాలు ఆవిష్కరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. డప్పులు వాయిస్తూ ప్రదర్శన సాగింది. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సభ జరిగింది. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మికులు సాధించిన ఎనిమిది గంటల పనిదినం హక్కు ప్రైవేటీకరణ, సరళీకరణ మూలంగా ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటలు అమల్లోకి వచ్చిందన్నారు. కార్మిక చట్టాలను బలహీన పరచడానికి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికరంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పరిశ్రమలోకి ఎవ్వరినీ అడుగు పెట్టనీయకుండా వాస్తవాలను లోలోపలే బందీ చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సులభ్, ఎస్ఎంఎస్ కార్మికులను శ్రీ లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్‌లో కలపాలని సమ్మె చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. మేడే స్ఫూర్తితో హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిరాజా, పి.బుజ్జి, పి.చిన్న, ఎన్.రఘు, సి.భాస్కర్, కె.పరశురాం, త్యాగరాజులు, బాలాజీ, శ్రీరాములు పాల్గొన్నారు. మంగళం బిటిఆర్ పురంలో సిఐటియు నాయకులు మల్లారపు నాగార్జున ఆధ్వర్యంలో మేడే జరిగింది. రాధాక్రిష్ణ, సతీష్, వాసు, చలపతి, నాగేష్ పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నాయకులు చంద్రశేఖర్, గంగులప్ప, రాజీబ షీర్, సుబ్రమణ్యం, మండూరు లక్ష్మి, విష్ణుప్రియ, రమ్యక్రిష్ణ ఆధ్వర్యంలో మేడే జెండా ఎగురవేశారు. కళాకారులు ఉదయ్‌భాస్కర్, మంజునాథ్, శ్రీనివాసులు, మోహనరవికృష్ణ, సోము ఉమాపతి, రెడ్డెప్పనాయుడు, గోపాల్ పాల్గొన్నారు.

వజ్రమ్మను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు



ఓజిలి : మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద వజ్రమ్మ చేస్తున్న రిలేదీక్ష ఏడో రోజుకు చేరుకుంది. పలువురు ప్రజాసంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.పద్మమ్మ, జెవికెఎస్ జిల్లా అధ్యక్షులు బి.గోపాల్ సంఘీభావం తెలిపారు. ఎంఇఒ భయపెట్టి వజ్రమ్మతో తెల్లకాగితంపై సంతకం చేసి, వేరే వారిని ఆ స్థానంలో తీసుకున్నారన్నారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న వజ్రమ్మను ఏ కారణంతో తొలగిస్తారని ప్రశ్నించారు. వెంటనే ఆమెను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



చంద్రగిరిలో..



దొరవారిసత్రంలో..



గూడూరు సిటీలో..



పాకాలలో..



నాగలాపురంలో..



పుత్తూరులో..



రేణిగుంటలో..



సూళ్లూరుపేటలో..



తిరుచానూరులో..



తిరుపతి క్యాంపస్‌లో..



తిరుపతి టీటీడీలో..



శ్రీకాళహస్తిలో..

ఎలక్ట్రికల్ ఏసీ బస్సుల సంఖ్య పెంపు

- కడప- తిరుపతి నాన్‌స్టాప్ సర్వీసులు
- 6న మదనపల్లికి మరో 12 ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల సంఖ్యను మరింత పెంచారు. తిరుపతి గమ్యస్థానంలో రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాలు, పట్టణాల నుంచి వాటిని దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తోన్నారు. ప్రస్తుతం తిరుపతి-తిరుమల మధ్య రాకపోకలు సాగిస్తోన్న ఈ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సు సర్వీసులను మరింత విస్తతం చేశారు. క్రమంగా వాటి సంఖ్యను మరింత పెంచనున్నారు. సోమవారం 12 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు ప్రయాణికుల కోసం అందుబాటులోకి వచ్చాయి. కడప నుంచి తిరుపతికి ఈ 12 బస్ సర్వీసులను ప్రవేశపెట్టారు. ఇవన్నీ నాన్‌స్టాప్ సర్వీసులే. కడప నుంచి బయలుదేరి నేరుగా తిరుపతికి చేరుకుంటాయి. ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి కడపలో ఈ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. తొలి సర్వీస్ తెల్లవారు జామున 4.30 గంటలకు కడప నుంచి తిరుపతికి బయలుదేరి వెళ్తుంది. అదే సమయానికి తిరుపతి నుంచి కూడా మరో ఎలక్ట్రిక్ ఏసీ నాన్‌స్టాప్ బస్ సర్వీసు కడపకు బయలుదేరుతుంది. సాయంత్రం 7:30 గంటల వరకు ఈ బస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం 7:30 గంటలకు చివరి ట్రిప్ ఉంటుంది. రోజూ 12 బస్సులు 18 ట్రిప్పులు మేర రాకపోకలు సాగిస్తాయి. ఇందులో పెద్దలకు 340 రూపాయలు, పిల్లలకు 260 రూపాయల ఛార్జీని వసూలు చేస్తారు. ఈ బస్సుల కోసం ఛార్జింగ్ స్టేషన్లను ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు ఇదివరకే అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అలిపిరి బస్ స్టేషన్‌లో ఈ ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. కడప ఆర్టీసీ డిపోలోనూ ఛార్జింగ్ స్టేషన్‌ను కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చారు. కాగా- ఈ నెల 6వ తేదీన తిరుపతి నుంచి మదనపల్లె మధ్య మరో 12 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు అందుబాటులోకి రానున్నట్లు ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు తెలిపారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా ఇప్పటికే తిరుమల-తిరుపతి మధ్య ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తోన్నామని మల్లికార్జునరెడ్డి తెలిపారు. దశలవారీగా ఆ సర్వీసులను మరింత విస్తరిస్తామని వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే స్పందన

తిరుపతి టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. స్పందనలో ప్రజల వద్ద నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐ ఏ ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో మేయర్, కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరిం చారు. ఈ నెల 9న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న 'జగనన్న కు చెబుదాం ' కార్యక్రమం పై ఇప్పటికే తమ అధికారులు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు తమ సమస్యలను 1902 కాల్ సెంటర్ కు తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, సూపరింటెం డెంట్ ఇంజినీర్ మోహన్, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్. వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై గోడపత్రికల ఆవిష్కరణ



ప్రజాశక్తి-క్యాంపస్: జిల్లా వినియోగదారుల సమాచార కేంద్ర ఆధ్వర్యంలో ప్రచురించిన సైబర్ నేరాలపై 'యుద్ధం', అవగాహనతో సైబర్ క్రైమ్స్ నివారణ అనే గోడపత్రికను తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో జిల్లా వినియోగదారు సంఘ అధ్యక్షులు పి. రాజారెడ్డి, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి,విశ్వం విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, జి.శివశంకర్ రెడ్డి తదితరలు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో తెలియని నెంబర్ నొక్కినా, వాట్సాప్‌లో ప్రముఖ కంపెనీలు స్పెషల్ లక్కీడిప్‌లు, లాటరీలు, బెట్టింగ్, యువతను ఉద్యోగ, వ్యాపార ప్రకటనల తోను, ఫేస్ బుక్ పరిచయంతోను చాలా మంది లక్షలాది రూపాయలు మోసపోవడం జరుగుతుం దన్నారు. మన సెల్ నెంబర్ తెలుసుకొని మన డేటా తెలుసుకొని బ్యాంక్ అకౌంట్లలో మొత్తం మనకు తెలియకుండానే చోరీ కావడం జరుగు తోందన్నారు. ఆన్‌లైన్ మోసాలను నియంత్రిం చాలంటే ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చేస్తున్న కషిని అభినందించారు. జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ నిరంతరం జరుగుతున్న మోసాలకు చాలా మంది బాధితులుగా ఉన్నారన్నారు. విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారు సంఘ కార్యదర్శి శ్రీనివాసులు, జి.శివశంకర్ రెడ్డి, దేవేంద్ర, బాలాజీ పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి



ప్రజాశక్తి-బాలాయపల్లి: గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో స్వరూపరాణి సూచించారు. సోమవారం మండలంలోని వెంగమాంబపురం గ్రామంలో పక్కా గృహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇంకా పునాదులు వేసుకోని వారు వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మురళీధర్‌ను కలిసిన మైనార్టీ నాయకులు



ప్రజాశక్తి-గూడూర్ టౌన్: గూడూరు పట్టణంలోని సనత్‌నగర్‌లో స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ నివాసంలో సోమవారం ఉదయం వైసీపీ మైనారిటీ విభాగం నాయకులు కలసి త్వరలో జరిగే ఆత్మీయ సమావేశానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ మగ్దూమ్, తిరుపతి పార్లమెంట్ కార్యవర్గ సభ్యుడు కాలేష, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జలీల్, యువత అధ్యక్షుడు బాబు,కరిముల్లా, విహారికుడు కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు పంచాయతీలో సోమవారం ఉదయం ఉపాధి హామీ పీడీ శ్రీనివాస ప్రసాద్ జరుగుతున్న పనులు తనిఖీ చేశారు. కూలీలకు రోజువారీ కూలి ఎంతవరకు పడుతోందని ఆరా తీశారు. నీటి వసతి, వేసవికాలం కావడంతో మజ్జిగ ప్యాకెట్లు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎండకు ముందుగానే పనుల వద్దకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో భానుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కయ్యూరి కిషోర్ మృతికి సంతాపం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని తొండమనాడు పంచాయతీ ఎగువవీధి దళితవాడకు చెందిన కిషోర్ అనారోగ్య కారణంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు గ్రామానికి చేరుకుని కిషోర్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి-క్యాంపస్: ఏపీ స్టేట్ గవర్నమెంట్ ఎన్‌సీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం తిరుపతి ఎన్జీవో హోంలో నిర్వహించారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా డి శ్రీనివాసులు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్‌సీసీ గ్రూప్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా గాండీవరం బాబు, సెక్రటరీగా రాజగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్ సరస్వతి, ఉపాధ్యక్షులుగా అంకయ్య, బిందు, బి. పెద్దిరెడ్డి నాయక్, ఆర్.రమేష్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్.రాంప్రసాద్ సింగ్, యస్.గౌస్ బాషా, రెడ్డినాయక్, సి.శిరీషలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు కొత్తగా ఎన్నికైన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. భవిష్యత్తులో అసోసియేషన్ సభ్యులందరికీ ఏ విధమైన సమస్యలు వచ్చినా ముందుండి తీర్చేలా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు.

తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి



ప్రజాశక్తి-పెళ్లకూరు: వేసవిలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎస్సై కృష్ణారెడ్డి మహిళా పోలీసులకు సూచించారు. సోమవారం పెళ్లకూరులోని పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ వేసవి సెలవులు ప్రారంభం కావడంతో పిల్లలు చెరువులు, కాలువలు, నీటి గుంటలు వద్దకు ఈతకు వెళ్లడం.. ప్రమాదవశాత్తు వాటిలో పడి మరణించడం చూస్తున్నామని.. దీనిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పిల్లలు ద్విచక్ర వాహనాలు నడపడంపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని.. నీటి కుంటల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

'మదన్నను గెలిపించుకుందాం'

ప్రజాశక్తి-రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సహకారంతో విప్పమానుపట్టడలో అభివృద్ధి పనులు చేస్తున్నామని సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవరెడ్డి కాలనీలోని రైతు భరోసా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పశుసంవర్ధక శాఖచే రాయితీపై పశుదానా అందించారు. రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో శాసనసభ్యులుగా బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

'గడప గడపకు మన ప్రభుత్వం'లో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యేలు సంజీవయ్య, ఎంఎస్ బాబు







ప్రజాశక్తి-ఓజిలి: వైసీపీ ప్రభుత్వంలోనే అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దనే అందిస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిల్లమానుచేను గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్‌రాజు, ఉచ్చూరు శోభారాణి, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌బాషా, సర్పంచులు సాయిరాం, కొండూరు ప్రభాకర్‌రాజు, హంసవేణి, వైసీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, పాదార్తి హరినాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ముమ్మడి సుబ్బారావుయాదవ్, శంకర్‌రాజు, రామచంద్రరాజు, రామ్‌ప్రసాద్‌రాజు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని జిల్లేడుపల్లి సచివాలయం, తంబుగానే పల్లి పంచాయతీ అస్సాన్పుర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ దత్తు రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నారే సోమశేఖర్, ఎంపీటీసీ శంకర్ రెడ్డి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం భారతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం


ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే జగనన్న లక్ష్యం అని రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం మండలంలోని కటికపల్లి, డీకే మర్రిపల్లి గ్రామ పంచాయతీ, పిల్లి గుండ్లపల్లి దళితవాడ ఎస్టి, బీసీ కాలనీ, కమ్మపల్లి గ్రామాలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, స్థానిక సర్పంచ్ మార్కొండయ్య, వైసిపి నాయకులు సురేష్, పలువురు కార్యకర్తలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు మణి, పిల్లిగుండ్లపల్లి గుణశేఖర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, కాపు సంఘ అధ్యక్షుడు విజయ్ బాబు, నాయకులు జనార్ధన్, కుప్పయ్య, రఘు, చిరంజీవిలు తదితరులు పాల్గొన్నారు.

నూతన డీఎస్పీగా శ్రీనివాసరావు




ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు డీఎస్పీగా నూతనంగా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పుత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలిశారు. పుత్తూరు డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా కృషి చేయాలని సూచించారు.

శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి సేవలో మంత్రి రోజా



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారిని సోమవారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా సోమవారం దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, పండితులు ఘన స్వాగతం పలికారు. పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.

వివాహ వేడుకల్లో బొజ్జల సుధీర్‌రెడ్డి



ప్రజాశక్తి -రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి దంపతులు సోమవారం రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మేనల్లుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు మునిచంద్రారెడ్డి, చెంచయ్య, ప్రతాప్, పుష్పనాథం, భాస్కర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, మునికష్ణ, వెంకటముని, రవి, శివయ్య, కిరణ్ పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం అవసరం



ప్రజాశక్తి–శ్రీకాళహస్తి: అందరికీ ఆరోగ్యం అవసరమని.. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు శ్రీపవిత్రారెడ్డి అన్నారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆస్పత్రి సంయుక్తంగా సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పవిత్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనందరి ఆరోగ్య బాధ్యత మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తీసుకుంటున్నప్పుడు, వారి ఆరోగ్య బాగోగులను పట్టించుకోవాల్సిన సామాజిక బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆ దిశగా ముందడుగు వేసి కార్మికుల దినోత్సవం కానుకగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజిఎం ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్మికుల పక్షాన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలుస్తోందని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ఆర్డీవో రామారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, సీనియర్ పాత్రికేయులు ఎంవీ రమణ, వీసీ వెంకటయ్య, వెంకటేష్, హరిబాబు, చక్రపాణి, ముని చంద్ర, చంద్రశేఖర్, ఎంజీఎం వైద్యులు, ఎంజిఎం సిబ్బంది మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంచితే అభివృద్ధి కాదు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పండ్లు, పాలు పంచితే అభివద్ధి జరిగిపోయిందన్నట్లు కాదని, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఈ నాలుగేళ్లలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ప్రశ్నించారు. మే డే సందకర్భంగా ఆమె కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ కార్మికుల పక్షపాతి అన్నారు. టీడీపీ హయాంలోనే కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పేదలకు ఎంతో సేవ చేశారన్నారు. వందలాది కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో సుమారు ఆరువేల కుటుంబాల వారికి టిడ్కో ద్వారా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత బొజ్జల గోపాలకృష్ణారెడ్డికే దక్కిందన్నారు. శ్రీకాళహస్తిలో జరిగిన అభివృద్ధి అంతా తన భర్త బొజ్జల గోపాలకష్ణారెడ్డి హయాంలో జరిగిందేనని ఆమె చెప్పారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి మాత్రం టీడీపీ హయాంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు మూసివేయించి పేద కార్మికుల ఆకలి తీరకుండా చేసింది వైసీపీ కాదా అని బొజ్జల బృందమ్మ ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఎంతో మంది పేదల కడుపు కొట్టారని ఆమె ఆరోపించారు. ఈ విషయం ప్రజలకు అందరికీ తెలుసన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధిలో బొజ్జల కుటుంబం కీలక పాత్ర పోషించిదని తాను ధైర్యంగా చెప్పగలనని చెప్పారు. బియ్యపు మధుసూదనరెడ్డి అనవసర ఆరోపణలు, విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని పలికారు.బియ్యపు మధుకు ప్రజలే తగు బుద్ధి చెబుతారన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ భేటీతో...టిడిపిలో సీట్ల కుంపటి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: రానున్న ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కలిసి పోటీ చేస్తారని ప్రచారం జరగడంతో టిక్కెట్లు ఆశించే టిడిపి తమ్ముళ్లలో ఆందోళన మొదలయ్యింది.. సీట్ల సర్దుబాటులో భాగంగా ఏ నియోజకవర్గాన్ని పవన్ అడుగుతారో తెలియక సతమతమవుతున్నారు. ఎన్నికలు జరగడానికి ఏడాది టైం ఉన్నా అభ్యర్థులను అధినేతలు ప్రకటించేంత వరకూ టిక్కెట్ ఆశించే నాయకుల్లో టెన్షన్ తప్పేలా లేదు. ముఖ్యంగా తిరుపతి సీటును పవన్ పట్టుబట్టే అవకాశం ఉండడంతో ప్రస్తుత నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ పరిస్థితి డైలమాలో ఉంది. ఇక సత్యవేడు, సూళ్లూరుపేట, జీడీనెల్లూరు, గూడూరు రిజర్వుడు నియోజకవర్గాల్లో టిడిపిలోనే గ్రూపులున్నాయి. దాదాపు ఇద్దరు ముగ్గురు బరిలో ఉండే అవకాశం ఉండడంతో ఆయా నియోజకవర్గాలు అధినేతకు తలనొప్పే. ఇందులో భాగంగానే సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఈనెల 4, 5, 6 తేదీల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు. 2, 3, 4 తేదీల్లో పర్యటించాల్సి ఉండగా వర్షాల కారణంగా ఈ సభలను వాయిదా వేశారు. ఈ పర్యటనలోనే నియోజకవర్గ ఇన్‌ఛార్జి పగ్గాలను అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. సూళ్లూరుపేటకు ప్రస్తుతం నెలవల సుబ్రమణ్యం ఇన్‌ఛార్జిగా ఉన్నారు. అయితే మాజీ మంత్రి పరసారత్నం ఈ సీటు తనకే ఇవ్వనున్నారని ప్రచారం చేసుకుంటున్నారు. అలాగే సత్యవేడులో మాజీ ఎంఎల్‌ఎ హేమలతను ఇన్‌ఛార్జిగా ప్రకటించి ఆమె కుమార్తెను అభ్యర్థిగా ప్రకటిస్తారని చర్చ నడుస్తోంది. అయితే గతంలో పోటీ చేసి ఓడిపోయిన జేడీ రాజశేఖర్, మాజీ ఎంఎల్‌ఎ తలారి ఆదిత్యలు పోటీ పడుతున్నారు. శ్రీకాళహస్తిలో బొజ్జల తనయుడు బొజ్జల సుధీర్‌కు పగ్గాలు అప్పగించినట్లే. ఇటీవల యువగళం పాదయాత్రలో నారా లోకేష్ సూచన ప్రాయంగా సుధీర్ పేరును ప్రకటించారు. వైసిపిలో ఉన్న ఎస్సీవీనాయుడు ఈ సీటు ఆశిస్తున్నట్లు చర్చ నడుస్తోంది. వెంకటగిరికి ఆనం రాంనారాయణరెడ్డి పేరు వినిపిస్తున్నప్పటికీ మాజీ ఎంఎల్‌ఎ కురుగొండ రామకృష్ణ ఈ సీటు తనకేనంటూ ప్రచారం చేసుకుంటున్నారు. తిరుపతిలో జనసేన అధినేత బరిలో నిలుస్తారని చర్చ నడుస్తోంది. ఈ వారంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలోనే తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జిలను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

ఏపీ సీఎం కప్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏపీ సిఎం కప్ టోర్నమెంట్ ఫైనల్స్ ను తిరుపతి జిల్లా లో జరపడం ఎంతో సంతోషిస్తున్నామని క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్ కే రోజా అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ స్టేడియంలో 2023 సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఏ.పి సి.ఎం కప్ టోర్నమెంట్‌ను 1 మే 2023 నుండి 05 మే2023 వరకు తిరుపతిలో పురుషులు, మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి ఆర్ కె. రోజా, శ్యాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, యువజన సర్వీసులు వాణీ మోహన్, జిల్లా కలెక్టర్ కే. వెంకట రమణ రెడ్డి, శ్యాప్ విసి అండ్ ఎండీ హర్ష వర్ధన్, శ్యాప్ డైరెక్టర్ల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. అనంతపురం జిల్లా మొదలు 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా చరిత్ర లో ఇంత పెద్ద ఎత్తున క్రీడా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరగలేదని, ఇది గొప్ప కార్యక్రమం అన్నారు. సుమారు 4900 మంది మహిళా, పురుష క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. తిరుమల శ్రీవారి పాదాల చెంత క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోష దాయకమన్నారు. క్రీడలలో పాల్గొనడం గెలిచేందుకు పోటీ పడాలని, మెడల్ సాధించలేక పోయినా నిరాశ చెందాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, సహకారం అందిస్తుందని, వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులుగా ఎదుగుటకు తోడ్పాటు ఉంటుందని అన్నారు. క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపి ఏపీ సిఎం కప్ 2023 డిక్లరేషన్ తో క్రీడలను ప్రారంభించారు. సమావేశంలో స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, ఎస్.ఈ ఆర్డబ్ల్యూఎస్ విజయకుమార్, సిఈఓ సెట్విన్ మురళి కష్ణ రెడ్డి, పిడి డి ఆర్ డి ఏ జ్యోతి, చీఫ్ కోచ్ సయ్యద్ హుస్సేన్, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు

తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో...

వేడుకగా మహాకుంభాభిషేకం



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో సోమవారం మహా కుంభాభిషేకం వేడుకగా జరిగింది. ఉదయం 6.00 గంటలకు గణపతి పూజతో మొదలైంది. అనంతరం ఉదయం 9.00 గంటలకు తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి , తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష , డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి మహా కుంభాభిషేకము సంబంధించిన ప్రధాన కలశము మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి దేవత ఆవాహనము స్వర్ణ యంత్రమును వారి చేతుల మీదుగా ఆలయ ప్రదర్శనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 70 మంది వేదపండితులచే ఈ మహా కుంభాభిషేకము జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కట్టా గోపి యాదవ్ , ధర్మకర్తల మండలి టి. వెంకటేశ్వరరావు, టి. రమణమ్మ, పి. ధన శేఖర్, వి. కృష్ణమ్మ, యం. భారతి, ఆలయ కార్యనిర్వహణాధికారి యం. మునికృష్ణయ్య పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో తిరుపతి రికార్డు

తిరుపతి టౌన్ : తిరుపతి నగర పాలక సంస్థకు 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.62 కోట్లు రావాల్సి ఉంది. అయితే ముందస్తు పన్ను వసూళ్లలో ఇంటిపన్ను 25.62 కోట్లు, నీటి ఛార్జీలు కోటి 91 లక్షలు, భూగర్భ నీటి ఛార్జీలు 51.56 లక్షలు, ఖాళీ జాగా పన్నులు 55 లక్షలు వెరశి మొత్తం 28 కోట్ల 59 లక్షల 94వేల 599 రూపాయలు వసూలైనట్లు కమిషనర్ హరిత వెల్లడించారు. పన్ను రాయితీని నగర ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. రాయితీతో కోటి 28 లక్షల రూపాయలు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు.

వెంకటగిరిలో 'అంతర్యుద్ధం'

అధికారులపై ద్వితీయశ్రేణి నాయకుల తిరుగుబాటు

ప్రజాశక్తి - వెంకటగిరి: వెంకటగిరిలో ఇటీవల జరిగిన తాజా రాజకీయ పరిణామాలతో అధికారులపై ద్వితీయశ్రేణి నాయకులు తిరుగుబాటు చేసే పరిస్థితి. వెంకటగిరి మున్సిపల్ కమిషనర్‌గా కొత్తగా వెంకటరామయ్య నియమితులయ్యారు. ఆయన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పనుల్లో అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. అయితే ద్వితీయశ్రేణి నాయకులు, కిందిస్థాయి ఉద్యోగులు సహకరించకపోవడంతో ఆయన విధుల్లో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సమాచారం. మున్సిపాలిటీకి మంచి గుర్తింపు తీసుకురావాలని అనేక ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించారు. ప్రతి శనివారం గుడి, బడి, పార్కులను ప్రజలతో కలిసి శుభ్రం చేయాలని నిర్ణయించుకున్నారు. ప్లాస్టిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చే వారి వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోవద్దని కిందిస్థాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. వెంకటగిరి మండల తహశీల్దార్ సైతం విఆర్ఒలు అనవసరంగా కార్యాలయం వద్ద ఉండకూడదని తేల్చి చెప్పారు. మధ్యవర్తం కూడా చేయడానికి వీల్లేదని చెప్పారు. ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి వారి పనులు చేయించుకోవాలని సూచించారు. నాయకులతో సంబంధం లేకుండా పనులు చేస్తుండడంతో జీర్ణించుకోలేని ద్వితీయశ్రేణి నాయకులు తహశీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. ఏదిఏమైనా అధికారులకు, అధికార పార్టీ నాయకులకు మధ్య వెంకటగిరిలో అంతర్యుద్ధం సాగుతోంది.

కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: మేడేని పురస్కరించుకుని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్, వైఎస్ఆర్ ప్రజా ప్రస్థానం సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ఈఎస్ఐ ఆసుపత్రిలో జరిగిన మేడే సంబరాల్లో భాగంగా హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ సిబ్బందితో పాటు స్థానిక మహిళా కార్మికులు చీరలు, పంచెలు, టవళ్లు పంచిపెట్టారు. వైఎస్ఆర్ ప్రజాప్రస్థానం సేవా సంస్థ అధ్యక్షులు డాక్టరు పిసి.రాయల్, మెడికల్ సూపరింటెండంట్ డాక్టరు శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర ఎవిఎస్ ప్రసాద్, రెడ్డెప్ప, కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు శ్రీదేవి కార్మికులు పాల్గొన్నారు.